# రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను



అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక






క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476



| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 206 | బుధవారం | 29-04- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 206 | Wednesday | 29-04- 2026 | Price: ₹3/- | Pages: 8 |




## మహిళా బిల్లును ఆమోదించి తీరుతాం

40 ఏళ్లుగా విపక్షాలు అడ్డుకుంటూనే ఉన్నాయి

వారణాసిలో ప్రధాని మోదీ 3



## నేడు బెంగాల్‌లో తుదిపోరు

పోలింగ్‌కు భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం

ఎన్ఐఏను అప్రమత్తం చేసిన ఈసీ 3

# భవిష్యత్ తరాలకు వరం

# ఫ్యూచర్ సిటీ

## ప్రపంచ దేశాలకు దీటుగా నగర ప్రణాళిక

60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం

భారత్‌లోనే నాలుగో నగరంగా తీర్చిదిద్దుతున్నాం

అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్

మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ

గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి

ప్రజాప్రతినిధులు సిటీ కోసం కృషి చేయాలి

బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి సీఎం రేవంత్ శంకుస్థాపన



**హైదరాబాద్, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):** ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి క షితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివ ద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా విOర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివ ద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్టేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా

మిగతా 2లో



## పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెంపు?

దేశవ్యాప్తంగా కొరతపై పుకార్లు

పుకార్లను ఖండించిన కేంద్రం

అలాంటి ఆలోచన లేదని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్28:** నేడు బెంగాల్ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారంటూ వస్తున్న పుకారా`లను కేంద్రం తోసిపుచ్చింది. అయితే అలాంటిదేవిO లేదని వినియోగదారులకు హావిO ఇచ్చింది. పశ్చిమబెంగాల్ పోలింగ్ ఈనెల 29న పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగనున్నాయంటూ వస్తున్న

మిగతా 2లో



## నూతన డీజీపీగా సీవీ ఆనంద్

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యOపీఎస్సీ ఎంపానెల్ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రస్తుతం సీవీ ఆనంద్ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన డీజీపీగా ప్రమోషన్ పొందనున్నారు. ఈ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ నియామకం అమల్లోకి వస్తుంది. తెలంగాణ ప్రస్తుత డీజీపీ కె. శివధర్ రెడ్డి ఈనెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ

మిగతా 2లో

## నేడు టెన్త్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడించింది. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేయనున్నట్లు సమాచారం. మార్చి 14 నుంచి ప్రారంభమైన ప్రధాన పరీక్షలు ఈ నెల 13న పూర్తయ్యాయి. సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ నెల 23వ తేదీతో జవాబు పత్రాల మOల్యాంకనం పూర్తయింది. మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేస్తామని ముందు నుంచి చెబుతున్నా... తాజాగా ఈనెల 29న విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది. దీంతో పరీక్షల విభాగం అన్ని ఏర్పాట్లు చేసింది.



## హిట్లర్‌ను మించిన రేవంత్



మా సీసీ కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు

అలాంటి పోలీస్ అధికారులను వదలం

మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక

**సంగారెడ్డి, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్ఖత్వం.. హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు

మిగతా 2లో




## అమరావతి నుంచి హైదరాబాద్‌కు 70 నిమిషాల్లోనే

చెన్నై నుంచి అమరావతికి 112 నిమిషాల్లో ప్రయాణం

త్వరలోనే బుల్లెట్ ట్రైన్ ప్రారంభం

ఐటీపట్నం కాబోనున్న విశాఖపట్నం

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన

**విశాఖపట్నం,ఏప్రిల్ 28 (క్విక్ టుడే న్యూస్):** చంద్రబాబు నేత త్వంలో విశాఖపట్నం త్వరలోనే ఐటీపట్నం కాబోతోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అమరావతి ` హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య 70 నిమిషాల్లో, చెన్నై నుంచి అమరావతికి 112 నిమిషాల్లో ప్రయాణం సాధ్యమవుతుందని

మిగతా 2లో

## గ్యాంగ్‌టక్‌లో మోదీ సందడి

సిక్కిం ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ప్రధాని

పిల్లలతో కలసి ఫుట్‌బాల్ ఆడిన మోదీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్28:** నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం

మిగతా 2లో



## డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డికి బెయిల్

నేడు జైలు నుంచి విడుదల అయ్యే ఛాన్స్

**హైదరాబాద్, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):** మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత మార్చి 14న రాత్రి రోహిత్‌ను పోలీసులు

మిగతా 2లో

## త్వరలో ఎస్400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్

ఐదో దశ సిస్టమ్స్ సరఫరాకు రష్యా అంగీకారం





## మండుతున్న ఎండలు

నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

ఇప్పటికే వడదెబ్బకు ముగ్గురు మృతి

దేశవ్యాప్తంగా కొనసాగుతున్న హీట్‌వేవ్

తరువాయి పేజీ..



## అమరావతి నుంచి హైదరాబాద్‌కు
# 70 నిమిషాల్లోనే

వివరించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల 08 నిమిషాల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. చెన్నై నుంచి కోల్‌కతా మధ్య రైల్వే లైన్లను 4 లేన్లుగా విస్తరించే పనులు చేపడతామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు సైబరాబాద్ నిర్మించారని.. ఐటీ అభివృద్ధిలో సైబర్ టవర్‌ది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నామని అన్నారు. ఆయనను దేశం గర్వించే విజనరీ లీడర్‌గా కేంద్రమంత్రి అభివర్ణించారు. యువనేత లోకేశ్ ఎనర్జీ, నాయకత్వం అద్భుతమని కొనియాడారు. సమస్యల పరిష్కారంలో యువనేతలకు లోకేశ్ ఆదర్శమని పేర్కొన్నారు. తయారీ రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత కీలకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. 2024 నుంచి సెమీకండక్టర్ల తయారీపై కేంద్రం దృష్టి సారించిందని తెలిపారు. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖపట్నానికి రావడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 1 నుంచి విశాఖపట్నం రైల్వే జోన్‌ను నోటిఫై చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

# హిట్లర్‌ను మించిన రేవంత్

నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. వీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు. రైతులు, రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ఎవరు మాట్లాడితే వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, బీఆరఎస్ పార్టీపై అక్రమ పోస్టులు పెడుతున్నారని పోలీసులకు క్రిశాంక్ ఫిర్యాదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లపై కేసులు పెట్టాల్సింది పోయి ఫిర్యాదు చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు పెట్టారని మండిపడ్డారు. నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారని ప్రశ్నించారు. బెయిల్ ఇవ్వాల్సిన కేసును పాత కేసులు చూపెట్టి జైల్లో వేశారని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే కేసు పెడతారా అని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు
# భారీగా పెంపు?

ఊహాగానాలను కేంద్రం కొట్టివేసింది. అలాంటి ఆలోచన ఏదీ లేదని వివరణ ఇచ్చింది. పశ్చిమాసియాలో ఘర్షణలతో గత రెండు నెలలుగా క్రూడాయిల్ ధరలు 50 శాతం పెరిగాయి. అయినప్పటికే రికార్డు స్థాయిలో గత నాలుగేళ్లుగా రిటైల్ పెట్రోల్, డిజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా చమురు ఉత్పత్తి ధరలు, పంప్ ధరల మధ్య వ్యత్యాసం పెరగింది. దీంతో ఇంధనం రిటైలర్లు ప్రతిరోజూ రూ.2,400 కోట్ల మేర నష్టాలను చవిచూస్తున్నారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారంతో పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పూర్తికాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం అనివార్యమని బలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో 'ప్యానిక్ బైయింగ' జరుగుతున్నట్టు తెలుస్తోందని, ఆయా ప్రాంతాల్లో పరిస్థితి గురించి రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతర సంప్రదింపులు జరుపుతున్నామని, రిటైల్ ఔట్‌లెట్స్‌ను మానిటర్ చేస్తున్నామని, అవసరమైన సరఫరాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, స్టాక్ అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఎలాంటి డ్రైఔట్‌లు లేవని చెప్పారు. 'తగినన్ని ఎల్‌పీజీ, పెట్రోల్, డీజిల్ సరఫరాలు మావద్ద ఉన్నయి. ధరలు కూడా నిలకడగా ఉన్నాయి. రేట్లలో ఎలాంటి పెరుగుదల లేదు' అని వివరించారు. వదంతులు నమ్మవద్దని కోరారు.

## డ్రగ్స్ కేసులో
# రోహిత్ రెడ్డికి బెయిల్

అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు పోలీసులు. వారిలో పైలట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, వ్యాపారవేత్త నమిత్ శర్మ ఉన్నారు. రోహిత్ రెడ్డి తరపున మాత్రమే న్యాయవాదులు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ మంజూరు కావడంతో బుధవారం చంచల్‌గూడ జైలు నుంచి రోహిత్ రెడ్డి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మార్చి 14న మొయినాబాద్ ఫాంహౌస్‌లో దాడులు చేసిన పోలీసులు.. కొకైన్, లిక్కర్ బాటిళ్లు, స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో పాల్గొన్న 11 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. వారిలో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.. ఒక నెలకు పైగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు. ఎపికి చెందిన ఓ ఎంపి కూడా దొరికినా స్టేషన్ బెయిల్‌తో బయటకు వచ్చారు.

## నూతన డీజీపీగా
# సీవీ ఆనంద్

నేపథ్యంలో తెలంగాణ పోలీస్ బాస్‌గా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఏప్రిల్ నెలాఖరులో ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవి విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కొత్త డీజీపీ ఎంపిక అనివార్యమైంది. అందుకు రాష్ట్రంలోని సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు జాబితాను ఇటీవల యూపీఎస్సీ.. రాష్ట ప్రభుత్వం పంపింది. ఆ జాబితాలో 1991 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యా మిశ్రా ఉన్నారు. వారిలో సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీగా ఎంపిక చేసింది.

# భవిష్యత్ తరాలకు వరం.. ఫ్యూచర్ సిటీ



సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు. ఇప్పుడు నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. జపాన్, జర్మనీ, సింగపూర్ వంటి దేశాల్లోని అత్యాధునిక నగరాల తరహాలో, భారత్‌లోనే నాలుగో నగరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. మనకున్న అద్భుతమైన ఆరఆరఆర్, ఐటీ ఎగుమతులు, కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో మన ఘనతలే ఈ నగరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ఈ నగర నిర్మాణానికి సహకరించే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. వచ్చే జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కోవిడ్



వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమాన సర్వీస్ సెంటర్లూ హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడేటా ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం ఒక నగరం కాదు, ఇది రాబోయే తరాల తలరాతను మార్చే అద్భుతమన్నారు. ఈ నగర నిర్మాణం అంత సులభం కాదు. ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఫ్యూచర్ సిటీలో కలవాలనుకునే గ్రామాలు... గ్రామ సభల్లో తీర్మానం చేసి ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. భవిష్యత్ తరాలకు అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధి గ్రామాల సర్పంచ్‌ల వివరాలు తెప్పించుకోవాలి. తమ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో సభలు పెట్టి తీర్మానాలు చేసి.. కలెక్టర్, మంత్రికి పంపాలి. ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు చేపడతాం. ఆదర్శ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతాం అని సీఎం అన్నారు. ఇకపోతేకేంద్రం దేశవ్యాప్తంగా ఏడు బులెట్ ట్రైన్లను ప్రకటిస్తే.. అందులో మూడు మన రాష్టానికే రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్ కేంద్రంగా ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలను అనుసంధానిస్తూ బులెట్ రైళ్లు పరుగులు తీయబోతున్నాయని చెప్పారు. కేవలం రైళ్లే కాదు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ బస్సు టెర్మినల్‌ను కూడా మనం నిర్మించుకోబోతున్నామని రేవంత్ తెలిపారు. మెట్రో, బులెట్ ట్రైన్, అత్యాధునిక బస్ టెర్మినల్.. ఇవన్నీ ఒకే చోట ఏర్పాటు కాబోతున్నాయన్నారు. త్వరలోనే రంగారెడ్డి జిల్లా ఒక మహా అద్భుతానికి సాక్ష్యం కాబోతోందని చెప్పారు. తాను కూడా ఈ గడ్డ నుండే ఊరికి వెళ్తాను.. అందుకే మీపై ఉన్న అభిమానంతో, ఈ ప్రాంత భవిష్యత్తు కోసం అద్భుతమైన ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ లేనివాడు ఫ్యూచర్ సిటీ అంటున్నాడని కొందరు అంటున్నారు... నా మీద ఏడ్చే వారికి నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి, నేను నా పని చేసుకుంటూనే పోతా.. మీ ఏడుపే నా చెవులకు వినిపించే మధుర సంగీతం అని రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మహేందర్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపి వేం నరేందర్ రెడ్డి, డిజిపి శిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు

**నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**

**ఇప్పటికే వడదెబ్బకు ముగ్గురు మృతి**

**దేశవ్యాప్తంగా కొనసాగుతున్న హీట్‌వేవ్**

హైదరాబాద్, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్): తెలుగు రాష్టాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు రావడం కష్టంగా మారింది. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఎండల తీవ్రత కారణంగా తెలంగాణలో విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. వడదెబ్బతో ముగ్గురు మృతి చెందగా, పిడుగుపాటుకు ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇకపోతే దేశవ్యాప్తంగా హీట్‌వేవ్ కొనసాగుతున్నది. ఎండలు దంచికొడుతున్నాయి. చాలా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి, కొన్ని చోట్ల వరుసగా గత కొన్ని రోజుల నుంచి ఎండ తీవ్రత 40 డిగ్రీలు దాటుతోంది. అయితే అదే స్థాయిలో విద్యుత్తు వినియోగం కూడా జరుగుతున్నది. సోమవారం ఒక్క రోజే దేశవ్యాప్తంగా గరిష్టంగా 255.85 గిగావాట్ల విద్యుత్తును వినియోగించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఎయిర్ కండీషనర్లు, డిజర్ట్ కూలర్లు అధికంగా వాడడం వల్ల విద్యుత్తు వినియోగం కూడా పీక్ స్థాయికి చేరుకున్నది. విద్యత్తు శాఖ డేటా ప్రకారం సోమవారం సుమారు 256 గిగా వాట్ల విద్యుత్తు వినియోగం జరిగినట్లు తెలిసింది. ఈనెలలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ఈ నెల రెండో అర్థభాగం నుంచి విద్యుత్తు మోత మోగుతున్నది. శుక్రవారం రోజు 252.07 గిగావాట్లు, శనివారం ఏప్రిల్ 25వ తేదీన 256.11 గిగావాట్ల వినియోగం జరిగినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. అయితే గత ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గింది. ఆదివారం 238.15 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. ఈ ఏడాది గరిష్టంగా 270 గిగావాట్ల విద్యుత్తు వినియోగం జరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ నిపుణులు చెబుతున్నారు.

## గ్యాంగ్‌టక్‌లో
# మోదీ సందడి



ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం అక్కడి క్రీడాకారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. ఈ ఆటకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో యువ మిత్రులతో కలిసి ఆడడం చాలా ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రధాని స్పోర్ట్స్ దుస్తుల్లో పిల్లలతో కలిసి ఆనందంగా ఫుట్‌బాల్ ఆడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సిక్కిం 50వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ముగింపు కార్యక్రమానికి మోదీ హాజరై.. రూ.4,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఆ రాష్ట్రం భారత యూనియన్‌లో చేరి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్నారు. అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలు, వీడియోలను ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అయ్యాయి. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. 'గ్యాంగ్‌టక్‌లో ఉదయం యువ స్నేహితులతో కలిసి ఫుట్‌బాల్ ఆడడం చాలా ఎనర్జీ ఇచ్చిందని మోదీ పేర్కొన్నారు.

# మహిళా బిల్లును ఆమోదించి తీరుతాం

**40 ఏళ్లుగా విపక్షాలు అడ్డుకుంటూనే ఉన్నాయి**

**వారణాసిలో ప్రధాని మోదీ**





వారణాసి, ఏప్రిల్28: పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడానికి తాము ఎంతగానో ప్రయత్నించామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కాంగ్రెస్, ఎస్పీ వంటి ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయాల వల్లే ఆ చట్టం అమల్లోకి రాకుండా ఆగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు అభివృద్ధి చెందడం, అసెంబ్లీలు, పార్లమెంట్‌లకు రావడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని..అందువల్లే 40 ఏళ్లుగా ఈ బిల్లును అడ్డుకుంటూనే ఉన్నారని అన్నారు. తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. మహిళా రిజర్వేషన్ అమలు చేయడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారు. వారణాసిలో నిర్వహించిన సభలో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడమనే మహా యజ్ఞం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నానని..అందుకు మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకునేందుకు వారణాసి వచ్చానని ప్రధాని పేర్కొన్నారు. ఈ బిల్లును తేవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని..ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని అన్నారు. సాధారణ కుటుంబాల మహిళలు పార్లమెంటు, అసెంబ్లీలకు రావాలని కోరుకున్నానని తెలిపారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం అధికారం తమ కుటుంబాలకే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లపై తమ పోరాటం ముగిసిపోలేదని, చట్టాన్ని అమలు చేసే వరకు పోరాడుతూనే ఉంటామన్నారు.

# సమృద్ధిగా పెట్రోల్, డీజిల్ నిల్వలు

**పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర**

హైదరాబాద్, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్): రాష్ట్రనీలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా సమద్ధిగా ఉన్నట్లు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 27 వ తేదీన డిమాండ్‌ను మించి పెట్రోల్ , డీజిల్ లను 29,939 కిలో లీటర్లు సరఫరా చేసినట్లు వివరించారు. సగటున రోజుకు 5,883 కిలో లీటర్లు పెట్రోల్, 7,348 కిలో లీటర్లు డీజిల్ కు డిమాండ్ ఉండేదని ఆయన తెలిపారు. కానీ 27 వ తేదీన 11,490 కిలో లీటర్లు పెట్రోల్, 18,449 కిలో లీటర్లు డీజిల్ ను వాహనదారులకు సరఫరా చేసినట్లు తెలిపారు. సరఫరాను క్షేత్ర స్థాయి అధికారులు, పెట్రోల్ కంపెనీల ప్రతినిధులతో రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అపోహలతో పెట్రోల్, డీజిల్ ను నిల్వచేసుకోవద్దని వినియోగదారులకు పౌర సరఫరాల శాఖ కమిషనర్ సూచించారు.



## శ్రీవారిని దర్శించుకున్న ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్

### దర్శనానంతరం పండితుల వేదాశీర్వచనం

**తిరుమల, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):**
భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో పాటు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్ఓ మురళీకృష్ణ, టిటిడి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి, అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఉపరాష్ట్రపతి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగా నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో భారత ఉపరాష్ట్రపతికి పండితులు వేదాశీర్వచనం చేయగా.. తితిదే ఛైర్మన్, ఈవో స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందించారు. సోమవారం విశాఖ ఆంధ్రావర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. అక్కడి నుంచి నేరుగా ఇక్కడికి చేరుకున్నారు. ఆయనకు స్థానిక నేతలు, అధికారులు స్వాగతం పలికారు.

## చర్లపల్లి స్టేషన్ వద్ద భూమి కేటాయించండి

### సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):**
ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద సౌకర్యాల కోసం అవసరమైన భూకేటాయింపులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ దగ్గర రోడ్లు, పార్కింగ్ కోసం భూమి, సికింద్రాబాద్ స్టేషన్ రోడ్డు విస్తరణ గురించి లేఖలో ప్రస్తావించారు. చర్లపల్లి స్టేషన్ దగ్గర రోడ్లు ఇరుకుగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. వాటిని విస్తరించాలని కోరారు. పార్కింగ్ కోసం స్టేషన్ దగ్గర అదనంగా 5 ఎకరాల భూమి కావాలన్నారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద కూడా రోడ్లు ఇరుకుగా ఉన్నాయని.. విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం స్వయంగా వీటిపై దృష్టి సారించాలని కోరారు.

## నేడు బెల్లంకొండ సాయిశ్రీనివాస్ వివాహం

### బంధువుల సమక్షంలో తిరుమలలో పెళ్లిబాజాలు

**తిరుపతి, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):**



టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఒక ఇంటివాడు కాబోతున్నాడు. కావ్య అనే యువతితో కలిసి ఆయన వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టనున్నాడు. వీరికి పెళ్లికి సంబంధించిన ముహూర్తం ఖరారైంది. 29వ తేదీ బుధవారం రాత్రి 11:13 గంటలకు తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారి సాక్షిగా అత్యంత వైభవంగా వీరి వివాహ వేడుక జరగబోతున్నట్లు సమాచారం. సంప్రదాయబద్ధంగా సాగే ఈ వైదిక వేడుక కోసం వధూవరులిద్దరూ ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శ్రవణ్ కుమార్ ప్రత్యేకంగా రూపొందించిన వస్త్రాలను ధరించబోతున్నారు. తిరుమలలో కేవలం కుటుంబ సభ్యులు మరియు అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి వేడుక జరగనుంది. అనంతరం మే నెలలో హైదరాబాద్‌లో చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు, రాజకీయ నాయకులు ,బంధుమిత్రుల కోసం భారీ ఎత్తున రిసెప్షన్ నిర్వహించబోతున్నారు.

## రిలయన్స్ ఫ్రాడ్ కేసులో ఈడీ దూకుడు

### సుమారు 3034 కోట్ల ఆస్తుల అటాచ్

**ముంబై,ఏప్రిల్28:**
రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ బ్యాంకు ఫ్రాడ్ కేసులో సుమారు 3034 కోట్ల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపుకు చెందిన సుమారు 19,344 కోట్లు అటాచ్ చేశారు.అటాచ్ చేసిన ప్రాపర్టీల్లో ముంబైకి చెందిన ఉషా కిరణ్ బిల్డింగ్, ఖండాలాలోని ఫార్మ్‌హౌజ్, అహ్మదాబాద్‌లోని సనాంద్‌లో ఉన్న భూమి ఉన్నాయి. రిలయన్స్ ఇన్‌ఫ్రా స్టక్చర్ సంస్థకు చెందిన 7.71 కోట్ల విలువైన షేర్లను కూడా జప్తు చేశారు. అనిల్ అంబానీకి చెందిన రైస్ ట్రస్ట్ ఆధీనంలో ఆ గ్రూపు ఉన్నది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఏర్పడిన సిట్ బృందం రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపు కేసులను విచారిస్తున్నది. మనీల్యాండరింగ్‌తో పాటు నిధుల మళ్లింపు, బ్యాంక్ నిధుల దుర్వినియోగం కోణంలో కేసు విచారణ జరుగుతున్నది. ఎస్బీఐ, పీఎన్బీ, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎల్ఐసీ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీబీఐ కేసులు నమోదు చేసింది. ఆ కేసులపై ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఆర్‌కామ్‌తో పాటు ఆ గ్రూపు కంపెనీలు దేశీయ, విదేశీ కంపెనీల నుంచి రుణాలు తీసుకున్నది, ఆ మొత్తం విలువ సుమారు 40,185 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు.

## లొంగిపోయిన మావోలకు పునరావాసం

### పర్యాటక శాఖలో గిరిదర్శక్ గైడ్లుగా శిక్షణ

**హైదరాబాద్, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):**
రాష్ట్రంలో లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో పునరావాసం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ముగింపు దశకు చేరుకున్నాయి. పర్యాటక శాఖలో గిరి దర్శక్ గైడ్ల పేరుతో వారికి ఉద్యోగాలు కల్పించింది. వారంతా కర్రెగుట్టలు, భద్రాచలం, ములుగు జిల్లాల్లో విధులు నిర్వహించనున్నారు. అందుకోసం వారికి.. నెల రోజులపాటు తెలంగాణ స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో(ఎసఐబీ), పర్యాటక శాఖ సంయుక్తంగా శిక్షణ అందించాయి. ఈ శిక్షణ పూర్తి కావడంతో.. వారిని పర్యాటక శాఖలో కొలువుల్లోకి తీసుకున్నారు. దేశవ్యాప్తంగా మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. అందుకోసం'ఆపరేషన్ కగార'ను తెరపైకి తీసుకు వచ్చింది. లొంగిపోయిన మావోయిస్టులకు నగదుతోపాటు పునరావాసం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రకటించాయి. దీంతో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ ప్రభుత్వాల ఎదుట భారీగా మావోయిస్టులు లొంగిపోయారు. తెలంగాణ ప్రభుత్వం.. వారిని గిరి దర్శక్ గైడ్లుగా పర్యాటక శాఖలో ఉద్యోగాలు

# గూగుల్.. ఏపీకి గేమ్ ఛేంజర్

### దేశానికి ఏపీ డేటా గేట్‌వేగా నిలుస్తుంది
### గ్రోత్ ఇంజిన్‌గా మారనున్న గూగుల్
### 2028 నాటికి గూగుల్ సెంటర్ పూర్తి
### ఎంఓయూలతోనే కాదు.. వాటిని ముందుకు తీసుకెళ్తున్నాం
### గూగుల్ సెంటర్‌కు శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు




**విశాఖపట్నం, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):**
గూగుల్ రాక.. విశాఖకే కాదు.. ఏపీకి ఒక గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ చరిత్రలో మరచిపోలేని రోజు ఇదన్నారు. భారతదేశానికి ఏపీ..అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుంది. విశాఖలోని తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, గూగుల్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్.. ఏపీ టెక్నాలజీతోపాటు దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందన్నారు. టెక్నాలజీ హబ్‌కు భవిష్యత్‌లో తుర్లవాడ పేరు మార్మోగుతుందన్నారు. టెక్నాలజీలో ఏపీ సగర్వంగా తలెత్తుకొని నిలబడుతుంది. కొత్త ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ స్వాగతం పలుకుతుంది. ఏఐ డేటా సెంటర్ ఒక గిగావాట్ సామర్థ్యంతో పని చేస్తుంది. సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. ఇప్పుడు భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది. ప్రముఖ సంస్థలు విశాఖలో పెట్టుబడులకు రావడం శుభపరిణామం. గూగుల్ ఆవిష్కరణలు.. ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రెండూ కలుస్తున్నాయి. ఓడరేవుల వంటి రంగాల్లో పని చేస్తున్న ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ.. ప్రజలకు కమ్యూనికేషన్‌తో అనుసంధానం చేస్తున్న మరో సంస్థ ఎయిర్‌టెల్.. ఈ మూడు సంస్థలు ఎప్పుడూ నూతన ఆలోచనలు చేస్తుంటాయన్నారు. 2028 సెప్టెంబర్ నాటికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలి. రెండు, మూడు నెలలు ముందుగానే పూర్తి చేసేందుకు సహకరిస్తాం. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తాం. భవిష్యత్‌లో అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా మారుతుంది. వ్యాపార నిర్వహణ ఖర్చు.. మిగిలిన నగరాలకంటే చాలా తక్కువగా ఉంటుంది. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఎంఓయూలకే పరిమితం కాదు.. ముందుకు ఎలా తీసుకెళ్లాలో చూపిస్తున్నాం. పెట్టుబడులు, ఒప్పందాలే కాదు.. ప్రారంభంలోనూ ముందున్నాం అని చంద్రబాబు అన్నారు. అలాగే విశాఖకు గూగుల్ రాక ఉత్తరాంధ్రకే గర్వకారణమని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటవుతోందని తెలిపారు. విశాఖను గూగుల్ ఎంపిక చేసుకోవడం ఏపీకి గర్వకారణమని వ్యాఖ్యానించారు. గూగుల్, ఎయిర్‌టెల్ రెండూ కీలక సంస్థలని వెల్లడించారు. సెప్టెంబర్ 2028 నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తవుతుందని స్పష్టం చేశారు. అతి త్వరలో అన్నిరంగాల్లో ఏఐ సేవలు వస్తాయని వివరించారు. 60 రోజుల్లో అనకాపల్లి, విశాఖపట్నానికి గోదావరి నీళ్లు వస్తాయని చెప్పుకొచ్చారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖకు అద్భుతమైన కనెక్టివిటీ ఉందని తెలిపారు. 2028 చివరినాటికి ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ తొలిదశ పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏఐ సిటీగా విశాఖ ఉంటుందని.. తెలిపారు. టెక్నాలజీలో దేశానికే గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ ఉందని వెల్లడించారు. పెట్టుబడిదారులే ఏపీకి భాగస్వాములని చెప్పారు. ఒప్పందాలే కాదని.. గ్రౌండింగ్ కూడా తమదే బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




# ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదు

### శబరిమలలో మహిళల ప్రవేశంపై సుప్రీం ధర్మాసనం
### రాజ్యాంగపరమైన ప్రశ్నలపైనే మా దృష్టి



**న్యూఢిల్లీ, ఏప్రిల్28:**
శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళల ప్రవేశం, ఇతర మతపరమైన ఆచారాలపై దాఖలైన రివ్యూ పిటిషన్లపై సుప్రీంకోర్టులో వాదనలు అత్యంత ఆసక్తికరంగా సాగుతున్నాయి. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల భారీ రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నైతికత, మతపరమైన విశ్వాసాల మధ్య జరుగుతున్న చర్చ దేశవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంది. విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టు ధర్మాసనం ఒక కీలకమైన అంశాన్ని స్పష్టం చేసింది. తాము కేవలం రాజ్యాంగపరమైన ప్రశ్నలపై మాత్రమే దృష్టి పెడుతున్నామని, వ్యక్తిగత ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదని కోర్టు తెలిపింది. నిర్దిష్టమైన ఆలయ సంప్రదాయాల కంటే, మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కుల పరిధినే తాము సమీక్షిస్తున్నట్లు వెల్లడించింది. వాదనల సమయంలో ఒక మహిళా న్యాయవాది అస్సాంలోని కామాఖ్య ఆలయ ఉదాహరణను కోర్టు ముందు ఉంచారు. అక్కడ మహిళల రుతుస్రావాన్ని ఒక వేడుకగా జరుపుకొంటారని ఆమె వివరించారు. అదే సమయంలో, అక్కడ జరిగే జంతు బలులను ఆపాలని ఒక పిటిషనర్ కోరగా.. ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆ ప్రస్తావనను తోసిపుచ్చింది. సీనియర్ అడ్వకేట్ శ్రీధర్ పోతరాజు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'మతపరమైన విశ్వాసాలను పరీక్షించేటప్పుడు నాస్తికుల అభిప్రాయాలను కోర్టు పరిగణనలోకి తీసుకోకూడదు' అని ఆయన వాదించారు. మతపరమైన హక్కులు కేవలం భక్తుల కోణం నుంచే చూడాలని, ఆచారాల పట్ల నమ్మకం లేని వారి వాదనలకు ఇక్కడ తావు లేదని ఆయన కోర్టుకు విన్నవించారు. ఆధ్యాత్మిక స్వేచ్ఛ అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్`21 (జీవించే హక్కు)లో అంతర్భాగమని శ్రీధర్ పోతరాజు వాదించారు. మతపరమైన ఆచారాల్లో న్యాయస్థానాల జోక్యానికి ఖచ్చితమైన పరిమితులు ఉండాలని న్యాయవాదులు కోరారు. వ్యక్తిగత విశ్వాసాలకు, రాజ్యాంగ నైతికతకు మధ్య ఉన్న సమతుల్యతపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.

## కేంద్రమంత్రి రాజీవ్ రంగన్ సింగ్‌తో వాకిటి శ్రీహరి భేటీ

### రాష్ట్రానికి రావాల్సిన సాయం తదితర అంశాల ప్రస్తావన

**హైదరాబాద్, ఏప్రిల్28 (క్విక్ టుడే న్యూస్):**



కేంద్రమంత్రి రాజీవ్ రంగన్ సింగ్‌తో వాకిటి శ్రీహరి భేటీ సందర్భంగా రాష్ట్రానికి రావాల్సిన సాయం తదితర అంశాలను ప్రస్తావించారు. రాజేంద్ర నగర్ లోని జాతీయ ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో కేంద్ర పశుసంవర్ధక పాడి పారిశ్రామికాభివృద్ధి మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌తో యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మత్స్య శాఖ డైరెక్టర్ నిఖిల, పశు సంవర్ధక శాఖ అధికారి లక్ష్మీ నారాయణ తదితరులు ఆయన వెంట ఉన్నారు. పశు సంవర్ధక, పాడి, మత్స్య శాఖల్లో తెలంగాణ అమలు చేస్తున్న పథకాలను కేంద్రమంత్రికి మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. కేంద్రం నుంచి తెలంగాణకు సహకారం ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ను శాలువా, పూల బోకే, మెమోటెంతో ఘనంగా సన్మానించిన మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్రానికి కేంద్రం నుంచి కావలసిన సహకారం, ఆక్వా కల్చర్, లైఫ్ సైన్సెస్ లో ఇన్సూరెన్స్, మోపెడ్ కేటాయింపుల్లో న్యాయం వంటి పలు అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.గోదావరి, కృష్ణా నదుల మధ్య ఉన్న 46 వేల పెద్ద చెరువులు, 26 వేల చిన్న చెరువులు, 100 రిజర్వాయర్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చే నిధులను తీసుకు రావడంలో విఫల మయింది.రాజేంద్ర నగర్ లో ఉన్న ఎనఎఫ్‌డిసిని తరలించమని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. తరలింపుపై వస్తున్న ప్రచారంపై కేంద్రమంతి రాజీవ్ రంజన్ దృష్టికి మంత్రి వాకిటి శ్రీహరి తీసుకుపోయారు. దీనిని తరలించే ఆలోచన లేదని కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ తెలిపారు.

## నేడు బెంగాల్‌లో రెండోదశ పోలింగ్


### భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
### ఎన్ఐఏను అప్రమత్తం చేసిన ఈసీ

**కోల్‌కతా, ఏప్రిల్28:**



పశ్చిమ బెంగాల్‌లో బుధవారం జరగనున్న రెండో దశ పోలింగ్‌కు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా భద్రతను మోహరించింది. రాష్ట్రంలో మొత్తం 294 శాసనసభ స్థానాలకు గాను 152 చోట్ల తొలి దశలో ఈ నెల 23న పోలింగ్ పూర్తయ్యింది. మిగిలిన 142 స్థానాల్లో బుధవారం రెండో దశ పోలింగ్ జరగనుంది. ఈ 142 స్థానాల్లో గత ఎన్నికల్లో టీఎంసీనే 123 చోట్ల విజయం సాధించగా.. భాజపా 18, ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ ఒకచోట గెలిచాయి. అయితే, పోలింగ్‌కు కొన్ని రోజుల ముందు రాష్ట్రంలో నాటుబాంబులు లభించడం, స్వల్ప పేలుడు ఘటనల నేపథ్యంలో ఈసీ అప్రమత్తమైంది. కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడం, ఓటింగ్‌కు అంతరాయం కలిగించేందుకు దుండగులు బాంబులను ఉపయోగించే ప్రమాదం ఉందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జాతీయ దర్యాప్తు సంస్థ ఎనఐఏకు సూచించింది. రాష్ట్రంలో పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. దక్షిణ పరగణాలు జిల్లాలోని భాంగర్ ప్రాంతంలో ఇటీవల ఓ ఇంట్లో అనేక నాటు బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన ఎనఐఏ, ముమ్మర దర్యాప్తు చేపట్టింది.

## నార్కట్ పల్లి తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్ర పటానికి అవమానం జరగగా భీమ్ ఆర్మీ ఆగ్రహం



**నార్కెట్పల్లి, ఏప్రిల్ 28(క్విక్ టుడే న్యూస్ ):**

నార్కట్ పల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి అవమానం జరగగా వీ=హా వెంకటేశ్వర్లు గారితో అంబేద్కర్ గారి కి జరిగిన అవమానం పై భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు  అభిప్రాయం మేరకు అంబేద్కర్ రాజ్యంగా నిర్మాత అని ఆయన అంటే ప్రతి ఒక్కరికీ గౌరవం అని ఆల్మార మీద పెట్టారు అని అది చిన్న తప్పుదశీ ఆయినప్పటికీ తనను క్షమించాలని ఇటువంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకుంటాం అని వీ=హా వెంకటేశ్వర్లు గారు తెలిపారు అనంతరం అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసరూ ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అజ్మత్ ఆలీ =× తరుణ్, భవాని అల్లే పరమేష్ పెరమళ్ళ రవి ాఖ జానీ బాజ భాను శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బంకుల్లో పెట్రోల్ దొరకడంలేదని వ్యక్తి నిరసన



**జనగామ, ఏప్రిల్ 28(క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా పాలకుర్తి చౌరస్తాలో ఓ వ్యక్తి పెట్రోల్ కొరత పై తన ద్విచక్ర వాహనం పై కూర్చొని నిరసన చేపట్టాడు, కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన దయ్యాల రమేశ్ అనే వ్యక్తి బంకుల్లో పెట్రోల్ దొరకడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసాడు, పెట్రోల్ కొరతకు కారణాలు ఏంటో అధికారులు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశాడు.

## హరిహర సుతునికి పంచామృత అభి షేకాలు...

### హాజరైన ఐక్య అయ్యప్ప గురు పీఠాల గురు స్వాములు

మహా అన్నదాన వితరణ, భక్తులకు మజ్జిగ పంపిణీ





**పినపాక ఆర్ సీ ఏప్రిల్ , (క్విక్ టు డే న్యూస్).**

శ్రీ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి వారి జన్మదిన నక్షత్రం ఉత్తరా నక్షత్రం సందర్భంగా అయ్యప్ప భక్త బృందం, ఐక్య అయ్యప్ప గురు పీఠా ల గురు స్వాముల ఆధ్వర్యంలో స్థానిక అశోక్ నగర్ లో స్వామి జన్మ దిన నక్షత్ర పూజలను మంగళవారం సతీష్ గురు స్వామీ ఆధ్వర్యంలో గురు స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతాలతో వేడుకగా అభిషేకం చేశారు. వేడుకల్లో భాగంగా స్వామి వారి ని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం హోమం, అష్టద్రవ్య ఫల అభిషేకం, అలం కరణ, పుష్పార్చన,పూజ కైంకర్యాలు నిర్వహించగా అయ్యప్ప భక్తులు అభిషేక కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి నామ స్మరణతో కనులవిందుగా అభిషేక కార్యక్రమం కొనసాగింది.స్వామియే శర ణం అయ్యప్ప.. శరణం శరణం అయ్య ప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ప్రాంగ ణమంతా మార్మోగింది. ఈ మహోత్సవా నికి పెద్దఎత్తున వివిధ అయ్యప్ప పీఠాల కు చెందిన గురు స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. భక్తుల అయ్యప్ప నామస్మరణతో ప్రాంగ ణంమంత ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకుంది. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు, ఎండల దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం మజ్జిగ ప్యాకె ట్లను పంపిణీ చేశారు. ఈ పూజా వేడుకలలో సమితి సింగారం సర్పంచ్, ఉప సర్పంచ్ కలిబోయిన మాధ వరావు, సురేష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ గురు స్వామి మాట్లాడుతూ, స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా ప్రతినెల అయ్యప్ప జన్మదిన నక్షత్రం రోజున ప్రతి గురుపీఠం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈనెల అశోక్ నగర్ లో ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్త బృందం సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పెట్రోలు బంక్‌లో నో స్టాక్ బోర్డులు పెట్టొద్దు

### కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎండగట్టండి

### కొండేటి శ్రీను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

**నిడమానూరు ఏప్రిల్ 28 (క్విక్ టుడే న్యూస్)**



తెలంగాణలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతతో పెట్రోల్ బంక్ ల ముందు నో స్టాక్ బోర్డులు కనబడుతున్నాయి, దీంతో ప్రజలు రైతులు,వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను విలేకరులతో మాట్లాడుతూ కేవలం లాభా పేక్షతోనే ఈ ఆయిల్ కంపెనీలు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం చమురు సంస్థలు కలిపి సామాన్యుడిని దోచుకునేందుకు పన్నిన కుట్రలో భాగమే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి. సమురు సంస్థల ద్వారా అన్ని బంక్ లకు ఆయిల్ సరఫరా పునరుద్ధరించాలని కోరారు, ఒకవైపు దేశంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని చెబుతూనే. మరోవైపు కృత్రిమ కొరతను సృష్టించడం కేంద్ర బిజెపి ప్రభుత్వ దుర్చర్యకు నిదర్శనం, ఇరాన్- ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో ఆయిల్ సంక్షోభాన్ని నివారించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ఓట్ల కోసం కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచకుండా నిలిపివేసి, ఎన్నికలు ముగిసిన వెంటనే సామాన్యుడిపై ధరల భారం మోపే ఎందుకు రంగం సిద్ధం చేసింది, రష్యా నుంచి అతి తక్కువ ధరకు ముడి చమురు దిగుమతి చేసుకున్నా. ఆ లాభాన్ని ప్రజలకు పంచకుండా కేవలం కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందని, పెట్రోల్ బంక్ డీలర్లు ముందస్తుగా వందల కోట్ల రూపాయల డిపాజిట్లు చెల్లించినప్పటికీ చమురు సంస్థలు ఆయిల్ ట్యాంకర్లను పంపడం లేదు, డీజిల్ దొరకక రైతులు,పలు ఇబ్బందులు పడుతున్న, ఇంధనం దొరకక లారీలు వాహనాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని, దీంతో నిత్యవసరాల ధరలు పెరిగి పేద మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందని, పెట్రోల్ బంకు యజమానులు ప్రైవేటు వ్యక్తులకు బ్లాక్ లో అమ్ముకోవడానికి లీటర్ల కొద్ది పెట్రోల్, డీజిల్ అమ్ముతున్నారని, బ్లాకులో వాహన దారులకు లీటర్ కు 50 నుండి 100 రూపాయల అదనంగా అమ్ముతున్నారని, జిల్లా ఉన్నంత అధికారులు పట్టించుకోవడంలేదని ఆయిల్ కంపెనీలు కేంద్ర ప్రభుత్వం కలిసి ప్రజలపై అధిక భారాలు మోపాలనే కుట్ర జరుగుతుందని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో లిసిపిఎం మండల కార్యదర్శి కందుకూరు కోటేష్, మండల కమిటీ సభ్యులు కోమాండ్ల గురువయ్య, మల్లీ కంటి చంద్రశేఖర్, వెంపటి మహేష్, బొడ్డు లింగయ్య, కోమండ్ల ఆంజనేయులు, వింజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కార్మిక వ్యతిరేకి మోడీ తెచ్చిన 4 లేబర్ కోడ్‌ల రద్దుకై సంఘటితంగా ఉద్యమించాలి

### ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని (మేడే ను)గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలి.

### సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్.

**తొర్రూరు ఏప్రిల్ 28(క్విక్ టుడే న్యూస్)**

కార్మిక వ్యతిరేకి మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయడానికి అసంఘటిత సంఘటిత కార్మికులందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని... ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించి కార్మిక రంగం అంటే మోడీ ప్రభుత్వానికి రుచి చూపించాలని తొర్రూరు సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పల్లెల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన అన్ని రంగాల కార్మికుల సమావేశంలో జమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ సంక్షేమ బోర్డు ఊసే ఎత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వమేమో కార్మికుల బలిదానాలతో సాధించుకున్న చట్టాలను రద్దు చేసే దిశగా 4 లేబర్ కోడ్ చట్టాలను అమలు చేసిందని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రపంచ కార్మిక దినోత్సవం నాటి నుండి మేడే అమరవీరుల స్పూర్తితో నూతన లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసేంతవరకు విడతల వరీగా ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్ని రంగాల కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంగం మండల ఉపాధ్యక్షులు మారిపల్లి నాగన్న, కోశాధికారి ఈసంపల్లి యాకన్న, పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ తొర్రూరు మండల కార్యదర్శి మంగళపల్లి శోభన్, డ్రిల్లింగ్ మిషన్ యూనియన్ మండల అధ్యక్షులు సూర యాకన్న, కార్మికులు బాచ్ సింగ్, తిమ్మిడి రవి, గాలిముట్టి చిన్నబాబు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వీడాలి: సిపిఎం డిమాండ్

**జనగామ, ఏప్రిల్ 28(క్విక్ టుడే న్యూస్):**

ధాన్యం సేకరణ మరియు కొనుగోలు ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ, రైతుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం (సిపిఎం) చిల్పూర్ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ రోజు మండలంలోని (ఐకేపీ) మరియు(పిఎసిఈ ) సెంటర్లను సిపిఎం బృందం సందర్శించి, రైతుల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. ఆయన లేవనెత్తిన ప్రధానాంశాలు ఇవే:ఆన్‌లైన్ విధానం మరియు గ్రేడింగ్ సమస్యలుధాన్య సేకరణలో ఆన్‌లైన్ సిస్టమ్‌ను వెంటనే రద్దు చేయాలి.క్షేత్రస్థాయిలో ధాన్యాన్ని పరిశీలించి గ్రేడ్ (ఎ. గ్రేడ్, బి. గ్రేడ్) నిర్ణయించాల్సిన అధికారులు, కేంద్రాల్లో ఉండకుండా ఎక్కడో ఉండి పర్మిషన్లు ఇస్తున్నారు. దీనివల్ల మిల్లులకు వెళ్ళిన తర్వాత తాలు, తేమ పేరుతో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.మిల్లులలో నిల్వలు - కేంద్రం చొరవ చూపాలిమీనాక్షి మిల్లులో సుమారు 55 వేల టన్నుల పాత ధాన్యం నిల్వ ఉంది. గత రెండు పంటలకు సంబంధించిన ఈ ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే బయటకు పంపేలా (క్లియరెన్స్) చర్యలు తీసుకోవాలి. అప్పుడే కొత్త ధాన్యం దిగుమతికి అవకాశం ఉంటుంది.మౌలిక సదుపాయాల లేమికొను గోలు కేంద్రాల్లో రైతులకు కనీస తాగునీరు, నీడ సౌకర్యం లేదు. తాత్కాలికంగా వేసిన పరదాలు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. తాలు పట్టే మిషన్లు సరిగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అదనపు వసూళ్లు బోనస్ చెల్లింపుమిల్లుల వద్ద రైతుల నుండి వసూలు చేస్తున్న అదనపు దిగుమతి చార్జీలను వెంటనే నిలిపివేయాలి.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా దొడ్డు మరియు సన్న రకం వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ వెంటనే చెల్లించాలి.మండలంలోని వివిధ కేంద్రాల దుస్థితి:సిపిఎం బృందం పరిశీలించిన నివేదిక ప్రకారం ధాన్యం తరలింపు తీరు ఇలా ఉంది:గ్రామం ప్రస్తుత పరిస్థితి కొనుగోలు వివరాలుపత్తెపూర్ సెంటర్ తెరిచి 20 రోజులైనా కేవలం 1 లారీ (650 బస్తాలు) మాత్రమే వెళ్ళింది.లింగంపల్లి 15 రోజులు గడిచినా ఒక్క లారీ కూడా లోడ్ అవ్వలేదు.శ్రీపతిపల్లి కేవలం 1 లారీ (630 బస్తాలు) తరలింపు.కొండాపూర్ 1 లారీ (650 బస్తాలు) మాత్రమే వెళ్ళింది.మల్కాపూర్ 2,500 బస్తాలు లోడ్ అయినా, 2 లారీలు ఇంకా మిల్లు వద్ద అన్ లోడ్ కాక ఆగిపోయాయి.

వెంకటాద్రిపేట 4 లారీలు (2,500 బస్తాలు) తరలించారు.రాజవరం 7 లారీలు (4,500 బస్తాలు) తరలింపు జరిగి పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది.హెచ్చరిక: ా మీనాక్షి మిల్లులో సుమారు 55 వేల టన్నుల ధాన్యం నిల్వ ఉందని, సివిల్ సప్లై అధికారులు స్పందించి ఆ నిల్వలను వెంటనే ఖాళీ చేయించాలని సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే మండలవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆవుల ప్రభాకర్, అపారదాపు రాజు, కర్రె నాగరాజు లు పాల్గొన్నారు.







### ఆంధ్రప్రదేశ్ మంత్రి

## నాదెండ్ల మనోహర్‌ని కలిసిన

### నకిరేకల్ నియోజకవర్గ జనసేన నాయకులు



**నార్కెట్పల్లి, ఏప్రిల్ 28 (క్విక్ టుడే న్యూస్ ):**

ంధ్రప్రదేశ్ పౌరసరపారాల శాఖ మంత్రి జనసేన పార్టీ పిఏసి చైర్మన్ యొక్క తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భాస్కర్ రావు ఇటీవలే మరణించిన విషయం తెలిసిందే ఈరోజు నకరేకల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఆయనను కలిసి వారిని పరామర్శించు సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకుపల్లి రామలింగం మండల పార్టీ అధ్యక్షులు మరియు శివ కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు మేడపైన అశోక్ యాదవ్, నకిరేకల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గొలుసులు హరీష్ యాదవ్, గాదే సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ చిత్ర పటానికి అవమానం జరగగా భీమ్ ఆర్మీ ఆగ్రహం



**నార్కెట్పల్లి, ఏప్రిల్ 28(క్విక్ టుడే న్యూస్ ):**

నార్కట్ పల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి అవమానం జరగగా వీ=ూ వెంకటేశ్వర్లు తో అంబేద్కర్ చిత్రపటానికి జరిగిన అవమానం పై భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు అభిప్రాయం మేరకు అంబేద్కర్ రాజ్యంగా నిర్మాత అని ఆయన అంటే ప్రతి ఒక్కరికీ గౌరవం అని ఆల్మార మీద పెట్టారు అని అది చిన్న తప్పుదశీ ఆయినప్పటికీ తనను క్షమించాలని ఇటువంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకుంటాం అని వీ=ూ వెంకటేశ్వర్లు తెలిపారు అనంతరం అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసరూ ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అజ్మత్ ఆలీ తరుణ్, భవాని అల్లే పరమేష్ పెరమళ్ళ రవి ూఖ జానీ బాజ భాను శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుద

### లారీల కొరత రవాణా

## సమస్యలు పరిష్కరించాలి

### రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్

### జనగామ మండలం శామీర్‌పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



**జనగామ, ఏప్రిల్ 28(క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ జనగామ మండలం శామీర్‌పేటలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేంద్రాల్లో నెలకొన్న సమస్యలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రవాణా లారీల కొరత కారణంగా ధాన్యం రోజుల తరబడి నిల్వ ఉండిపోవడంషార్టేజ్ పేరుతో మిల్లర్లు రైతుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేయడం, తాలు, తరుగు, మట్టి పేర్లతో అనవసరంగా కట్టింగ్ చేయడం ద్వారా రైతులను నష్టపరచడం, జిల్లా కలెక్టర్ మిల్లర్లకు చెల్లించాల్సిన రూ.18 కోట్ల వర్కింగ్ చార్జెస్ విడుదల కాలేదని కారణం చూపుతూ ధాన్యం దించుకోవడం నిరాకరించడం పొట్టి గింజలకు "సీ గ్రేడ్" వేయాలని వ్యవసాయ శాఖ అధికారులు నిర్ధారించి ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందికి ప్రత్యేక టోకన్లు ఇవ్వాలని కేంద్రం నిర్వాహక సిబ్బందిపై మిల్లర్లు ఒత్తిడి తెచ్చడం వ్యవసాయ శాఖ ఏఈవోలు సరైన పరిశీలన చేసి టోకెన్లు జారీ చేయాలని డిమాండ్ ప్రభుత్వం నిర్దేశించిన 40 కిలోల 650 గ్రాముల బరువుకు బదులుగా 41 కిలోలు పైగా ఉండాలని మిల్లర్లు షరతులు విధించడం ఇవన్నీ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రస్తుతం కేంద్రంలో 167 మంది రైతులు ధాన్యాన్ని ఆరబోసుకుంటుండగా, 80 మంది రైతుల ధాన్యం తేమ స్థాయి సరైన స్థాయిలో ఉన్నప్పటికీ కేవలం 18 మంది రైతుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతోంది. ఇది పూర్తిగా నిర్లక్ష్యపూరిత ధోరణి అని ఆయన మండిపడ్డారు.


# గర్భం వచ్చింది అని వెళ్తే గర్భ నిరోధక మాత్రలు

### నల్గొండలో విచ్చలవిడిగా కార్పొరేట్ హాస్పిటల్ దోపిడీలు

### వేణు విద్య హాస్పిటల్ లో వైద్యం మిథ్య

**నల్గొండ ఏప్రిల్ 28 (క్విక్ టుడే న్యూస్)**

నల్లగొండ జిల్లా గిరికబాయి గూడెంకు చెందిన కాకురాళ్ల కిరణ్మయి గర్భధారణ నిర్ధారణ అనంతరం నల్లగొండలోని వేణు విద్య మల్టీ స్పెషాలిటీ ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించారు. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం, గర్భం సురక్షితంగా కొనసాగేందుకు అవసరమైన చికిత్స ఇవ్వాల్సిన సమయంలో, సంబంధిత డాక్టర్ విద్యా భార్గవి గర్భ నిరోధక మాత్రలు సూచించడమే కాకుండా ప్రిస్క్రిప్షన్ రాయడం జరిగింది. ఈ ఘటనతో గర్భానికి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలుగా అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికీ, సరైన వైద్య సేవలు అందలేదని వారు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో డాక్టర్ వైద్య విధానం, అర్హతలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అదే సమయంలో, ప్రభుత్వ సేవలో ఉన్న వైద్యురాలు ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహిస్తున్నారనే అంశం కూడా చర్చనీయాంశమైంది. ఆ డాక్టర్ ఎవరో కాదు విద్య భార్గవి. అసలు ఎవరి డాక్టర్ విద్య భార్గవినల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కానీ ఆమెకు ప్రయివేటు ఆసుపత్రి కూడా ఉంది. ఆమె రెండు చేతుల సంపాదనే లక్ష్యం తో పని చేస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఈమె అటు ప్రభుత్వ డాక్టర్ గా చలామణి అవుతూ ప్రయివేటు గా ట్రీట్మెంట్ చేస్తుంది మరి అధికారులకు ఇది కనిపించడం లేదా లేక ఆమె వద్ద నుండి అధికారులకు పెద్ద ఎత్తున తాయిలాలు అందుతున్నాయని అందుకే మౌనం గా ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మనుషులను అన్నాక తప్పులు చేయమాఇదే విషయం పైన డాక్టర్ విద్యా భార్గవి ని ఇలాంటి మందులు రాయడం ఏంటి అని ప్రశ్నిచగా మనుషులు అన్నాక తప్పు చేయమా అనుకోకుండా ఒకరికి రాయబోయి మీకు రాసిన అని నేను లీగల్ గా వెళ్తా అని పొగరుగా సమాధానం చెప్పింది అని అలాగే మరి ప్రాణం పోతే ఎలా అంటే సమాధానం ఇవ్వకుండా వెళ్లిపోయారు అని తెలిపారు. ఇదే విషయమై 2వన్ టౌన్ లో పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా వైద్య శాఖ అధికారికి అలాగే డ్రగ్స్ అధికారికి పిర్యాదు చేస్తానని తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టి,




నిజానిజాలు వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారిక వివరాలు, వైద్యుల స్పందన కోసం ఎదురుచూపులు చూస్తున్నారు మరి అధికారులు బాధితులకు బాసట గా నిలుస్తారా లేక తప్పుడు ప్రిస్క్రిప్షన్ రాసిన డాక్టర్ కి వంత పడుతారా ప్రయివేటు ఆసుపత్రులు పెట్టుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో జీతాలు తీసుకుంటూ ఉన్న వారి మీద కలెక్టర్ చర్యలు తీసుకుంటారా వేచి చూడాలి. మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకునేనాఈ వేణు విద్యా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా 5 అంతస్తులు నిర్మాణం చేసినట్లు స్పష్టం గా కనిపిస్తుంది అలాగే సీసీ రోడ్డు ను కబ్జా చేసి మరీ నిర్మణాలు చేసినట్లు ఉంది మరి మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే

# సమాచార చట్టం ప్రకారం సమాచారాన్ని కోరే హక్కు

**పౌరునికి ఉండటంతో పాటు**

**-రికార్డులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసే అధికారం కూడా పౌరునికి ఉంటుంది**

**-రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి**






**నల్గొండ ఏప్రిల్ 28 (క్విక్ టుడే న్యూస్)**

ప్రభుత్వ అ ధికార యంత్రంగాలలో పారదర్శక త, బాధ్యతను కలిగి ఉండేందుకు సమాచార హక్కు చట్టం పౌరుడి చేతిలో వజ్రాయుధంలా పనిచేస్తుందని రాష్ట్ర స మాచార కమిషన్ ప్రధాన కమిషనర్ విశ్రాంత ఐఎఫ్ఎస్ అ ధికారి డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆ యన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అ ధికారులు, అధికార యంత్రాంగాలకు ఉద్దేశించి ఏర్పాటు చే సిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ప్రజాస్వామ్య దేశంలో సమాచారం ఉంటేనే ప్రజలకు ఉ పయోగమని, అయితే అలాంటి సమాచారాన్ని అందించే బాధ్యత పబ్లిక్ అథారిటీలపై ఉందని అన్నారు. ప్రతి పబ్లిక్ అథారిటీ పారదర్శకంగా, బాధ్యతగా సేవలు అందించేందు కు సమా చార హక్కు చట్టం ఉపయోగపడతుందన్నారు. ఇందుకుగాను ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజాసేవకులం అన్న విషయాన్ని మరువరాదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సమాచార హక్కు చట్టంలోని చాప్ట ర్లు, సెక్షన్లు, ఉపవిభాగాలు తదిత అంశా లపై ఆయా సెక్షన్ల వారిగా కూలంక షంగా వివరించారు. సమాచారచట్టం ప్రకా రం సమాచారాన్ని కోరే హక్కు పౌరునికి ఉండడంతో పా టు, రికార్డులను, క్షేత్రస్థాయిలో పను ల ను తనిఖీ చేసే అధి కారం కూడా ఉందని తెలిపారు. అధికార యంత్రాంగాలు పౌరులు కోరినప్పుడే సమాచారం ఇవ్వడం కాకుండా సమా చార హక్కు చట్టం, సెక్షన్ 4 (1)బి ప్రకారం స్వచ్ఛందంగా స మాచారం ఇచ్చేలా అధికార యంత్రంగాలు తయారు కావా లని, ముఖ్యంగా పబ్లిక్ అథారిటీ బాధ్యతలు, విధులు,నిర్వ ర్తించే పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు 4 (1) బి రిజి స్టర్ లను అప్డేట్ చేసుకోవాలని, వీటన్నిటిని ప్రజలకు తెలి సే విధంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. పౌరులు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత అధికా ర యంత్రాంగాలపై ఉందని అన్నారు. రా ష్ట్రవ్యాప్తంగా స మాచార హక్కు చట్టం కింద 1,20,000 దరఖాస్తులు వస్తే లక్ష మందికి సమాచారం ఇచ్చిన ఘనత రాష్ట్రానిదన్నా రు.150 00 నుండి 20వేల వరకు అప్పీల్స్ రాష్ట్ర సమాచార కమిషన్ కు వ స్తున్నాయని తెలిపారు. గడచిన పది నెల ల్లో 15 వేల కేసులను రాష్ట్ర సమాచార కమిషన్ పరిష్కరిం చి నట్లు ఆయన వెల్లడించారు. కావాలని సమాచారం ఇవ్వని15 మంది పౌర సమాచార అ ధికారు లపై చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని, ఇప్ప టివరకు 18 జిల్లాలను రాష్ట్ర సమాచార కమిషన్ ప ర్యటిం చిందని,4,5 సంవత్సరాలకు పాత కేసులు అన్నింటిని ప రి ష్కరించడం జరిగిందని, ప్రస్తుతం కమిషన్ వద్ద 10 వేల కే సులు పెం డింగ్ లో



ఉన్నాయని,మే 15 నాటి కి రెవెన్యూ, మున్సిపల్ తప్ప త క్కిన అన్ని కేసులు పరిష్కరిస్తామ ని చెప్పారు. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరుకు న్న సమాచారాన్ని పొందే అవకాశం ఉ న్నందున పీఐవోలు, అధికార యం త్రంగాలు ప్రజల పక్షాన ఆలోచించి అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మూడవ పార్టీ ఇన్ఫర్మేషన్, వ్యక్తులు అడిగేస మాచారం ఇవ్వవలసిన సమాచారం, ఇవ్వకూడని సమాచారం, తదితర వివరాలను తెలియజేశారు. కావాలని సమాచారం ఇవ్వని15 మంది పౌర సమాచార అ ధికారు లపై చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని, ఇప్ప టివరకు 18 జిల్లాలను రాష్ట్ర సమాచార కమిషన్ ప ర్యటిం చిందని,4,5 సంవత్సరాలకు పాత కేసులు అన్నింటిని ప రి ష్కరించడం జరిగిందని, ప్రస్తుతం కమిషన్ వద్ద 10 వేల కే సులు పెం డింగ్ లో ఉన్నాయని,మే 15 నాటి కి రెవెన్యూ, మున్సిపల్ తప్ప త క్కిన అన్ని కేసులు పరిష్కరిస్తామ ని చెప్పారు. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరుకు న్న సమాచారాన్ని పొందే అవకాశం ఉ న్నందున పీఐవోలు, అధికార యం త్రంగాలు ప్రజల పక్షాన ఆలోచించి అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మూడవ పార్టీ ఇన్ఫర్మేషన్, వ్యక్తులు అడిగే స మాచారం ఇవ్వవలసిన సమాచారం, ఇవ్వకూడని సమాచారం, తదితర వివరాలను తెలియజేశారు. కావాలని సమాచారం ఇవ్వని15 మంది పౌర సమాచార అ ధికారు లపై చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని, ఇప్ప టివరకు 18 జిల్లాలను రాష్ట్ర సమాచార కమిషన్ ప ర్యటిం చిందని,4,5 సంవత్సరాలకు పాత కేసులు అన్నింటిని ప రి ష్కరించడం జరిగిందని, ప్రస్తుతం కమిషన్ వద్ద 10 వేల కే సులు పెం డింగ్ లో ఉన్నాయని,మే 15 నాటి కి రెవెన్యూ, మున్సిపల్ తప్ప త క్కిన అన్ని కేసులు పరిష్కరిస్తామ ని చెప్పారు. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరుకు న్న సమాచారాన్ని పొందే అవకాశం ఉ న్నందున పీఐవోలు, అధికార యం త్రంగాలు ప్రజల పక్షాన ఆలోచించి అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మూడవ పార్టీ ఇన్ఫర్మేషన్, వ్యక్తులు అడిగే స మాచారం ఇవ్వవలసిన సమాచారం, ఇవ్వకూడని సమాచారం, తదితర వివరాలను తెలియజేశారు. కావాలని సమాచారం ఇవ్వని15 మంది పౌర సమాచార అ ధికారు లపై చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని, ఇప్ప టివరకు 18 జిల్లాలను రాష్ట్ర సమాచార కమిషన్ ప ర్యటిం చిందని,4,5 సంవత్సరాలకు పాత కేసులు అన్నింటిని ప రి ష్కరించడం జరిగిందని, ప్రస్తుతం కమిషన్ వద్ద 10 వేల కే సులు పెం డింగ్ లో ఉన్నాయని,మే 15 నాటి కి రెవెన్యూ, మున్సిపల్ తప్ప త క్కిన అన్ని కేసులు పరిష్కరిస్తామ ని చెప్పారు. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరుకు న్న సమాచారాన్ని పొందే అవకాశం ఉ న్నందున పీఐవోలు, అధికార యం త్రంగాలు ప్రజల పక్షాన ఆలోచించి అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మూడవ పార్టీ ఇన్ఫర్మేషన్, వ్యక్తులు అడిగే స మాచారం ఇవ్వవలసిన సమాచారం, ఇవ్వకూడని సమాచారం, తదితర వివరాలను తెలియజేశారు. రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు భారతదేశం లో అమలు చేస్తున్న వివరాలు తె లియజేస్తూ అధికార యంత్రంగా లు, పిఐఓలు సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన పెం చుకోవాలని అన్నారు. ప్రపంచంలో సమాచార హక్కు చట్టం అమల్లో భా రతదేశం నాలుగో స్థానంలో ఉంద ని ఆయన వెల్లడించారు. 1766 లో స్వీడన్ దేశంలో సమాచార హక్కు చట్టం కమిషన్ అమలు చేయడం ప్రారంభమైందని, 2005 సంవత్స రంలో భారత దేశంలో ఈ చట్టం అమల్లోకి వచ్చిన ట్లు వెల్లడించారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖ ర్ మాట్లా డుతూ సమాచార హక్కు చట్టం అమలులో భా గంగా జిల్లాలో ఎ ప్పటికప్పుడు దరఖాస్తులను జిల్లా మండ ల అధికారులతో సమీక్షించ డం జరుగుతున్నదని, అదేవి ధంగా అప్పీల్లను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, రెవెన్యూ అదన పు కలెక్ట్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలె క్టర్ వై. అశోక్ రెడ్డి, డిఎస్ఓ రా జశేఖర్, ఆర్ డి ఓ లు, జిల్లా అధికారులు, పౌరసమాచార అధికారులు ఉన్నారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
బుధవారం 29 ఏప్రిల్ 2026
quicktodaynews.com


## రాష్ట్రవ్యాప్తంగా ఏ ఐ ఎస్

# ఎఫ్ ఏ ఐ వై ఎఫ్ విద్యార్థి

**యువజన సంఘాల నాయకులను అర్ధరాత్రి నుంచి అరెస్టు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్**

**రేవంత్ రెడ్డి సర్కార్ ను ఖండిస్తున్నాం ఏఐవైఎఫ్**

**ఏ ఐ వై ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్**



**వలిగొండ ఏప్రిల్ 28**

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను పోరాటాలను ఆపలేరువెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య హక్కుల పై దాడివిద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయమంటే అరెస్టు చేయడం సరికాదుఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నేడు జరుగు హాలో విద్యార్థి చలో సీఎం ఇంటికి కార్యక్రమానికి తరలి వెళ్లనున్న విద్యార్డులను పోలీసులు తెల్లవారి నుండి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలు విడుదల చేయమంటే అక్రమ అరెస్టు చేసి విద్యార్థి ఉద్యమాన్ని అణిచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వారు అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే విద్యార్థులను,యువత ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాపితంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వారు మండిపడ్డారు.తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారితో పాటు ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి, కార్యదర్శి సుద్దాల సాయికుమార్ లను కూడా అరెస్టు చేశారు.

## చేతులకు బొబ్బలు వచ్చిన

# కుటుంబ పోషణ కోసం

**మండుటెండ లో పనిచేస్తున్న**

**కనీస వేతనంకు నోచుకోని ఉపాధి హామీ కార్మికులు**

**కొండమడుగు నరసింహా**



**చౌటుప్పల్, ఏప్రిల్ 28**

ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల వల్ల వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పుల వల్ల వ్యవసాయంలో సరిగా పని దొరకని కుటుంబ పోషణ కోసం చేతులకు బొబ్బలు వచ్చిన మండుటల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులకు కనీస వేతనం అమలుగాక అర్థకలి తో జీవిస్తున్నారని,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ ఆవేదన వెలిబుచ్చారు.మంగళవారం చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి వారి సమస్యలు తెలుసుకున్న తర్వాత నరసింహ పాల్గొని మాట్లాడుతూ...పాలకులు ఒక్కసారి ఉపాధి హామీ కార్మికులు పని ప్రదేశంలో చేపడుతున్న బాధలను,కష్టాలను తెలుసుకోవాలని సూచించారు.జై కేసారం గ్రామంలో ఉపాధి హామీ కార్మిక సమస్యలు కష్టాలు చెప్పలేని విధంగా ఉన్నాయని అన్నారు.మండుటెండలో గుట్ట దగ్గర మట్టి తొవ్వడం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పక్కన ఉన్న చెరువు కుంట కూడా కుండల ద్వారా నీళ్లు తెచ్చి మట్టి తడిపి తోవుతున్నారని అన్నారు.దాదాపు 50 మంది పనిచేస్తున్నారు అంటే 30 మందికి పైగాచేతులకు బొబ్బలు వచ్చినయని ఆవేదన వెలిబుచ్చారు.కనీసం తాగడానికి గ్రామపంచాయతీ ద్వారా నేను అందించాలని ఉన్న జై కేసారంతో పాటు జిల్లా వ్యాప్తంగా వందలాది గ్రామాల్లో త్రాగునీరు అందించడం లేదని విమర్శించారు.నీడ కోసం తింటూ ఏర్పాటు చేయాలని ఉన్న ఎందుకు అమలు చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు.ఉపాధి హామీ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు తెచ్చి శాశ్వత ఆదాయాలను సమకూర్చిన ఉపాధి హామీ కార్మికుల పట్ల పాలకులు ఇంత వివక్షత చూపడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం తగిన బాధ్యత తీసుకొని ఉదయం పూట మాత్రమే పనులు పెట్టి,రెండు పూటలా ఫోటో విధానం రద్దుచేసి,పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించి,పనిముట్లు ఇచ్చి 200 రోజులపని దినాలతో పాటు రోజు కూలికి 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి రక్షణ కోసం 2005లో తీసుకొచ్చిన మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని.నూతన జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని,కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మే 15న దేశవ్యాప్తంగా ఉపాధి హామీ కార్మికుల సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని నరసింహ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు,మండల సహాయ కార్యదర్శి పొట్ట వెంకటయ్య,రైతు సంఘం నాయకులు పొట్ట శ్రీను,గ్రామ ఉపసర్పంచ్ బోదాసు వెంకటేశం మండల నాయకులుచాపల మారయ్య,మరియు ఉపాధి కార్మికులు,తదితరులు పాల్గొన జరిగింది...

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతుకు భద్రత

**ధైర్యంగా పంట సాగు చేసి లాభాలు పొందాలి**

**రైతులను మోసగించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**


**తొర్రూరు ఏప్రిల్ 28(క్విక్ టుడే న్యూస్)**

ఆయిల్ ఫామ్ పంట సాగుతో రైతులకు ఆర్థిక భద్రత లభిస్తుందని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తెలిపారు.తొర్రూరు మండలం హరిపిరాల శివారులోని పామాయిల్ నర్సరీలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఫామ్ ఆయిల్ సాగుపై ఆయిల్ ఫీడ్ జిల్లా ఇశీన్చార్జి సిహెచ్ దయాకర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి తో కలిసి జంగా రాఘవరెడ్డి మాట్లాడారు.పంట మార్పిడి లో భాగంగా ఆయిల్ ఫామ్ సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.23 వేలకు పైగా పెంచామని చెప్పారు. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు.ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2.72 లక్షల ఎకరాల్లో 73,696 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగుచేస్తున్నారు. రానున్న మూడేళ్లలో విస్తీర్ణం 10 లక్షల ఎకరాలకు చేరాలన్నారు. కంపెనీలు నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలను రైతులకు అందిస్తున్నాయని తెలిపారు.ఎకరా ఆయిల్పామ్ సాగుకు రూ.50 వేల వరకు మొక్కలు, డ్రిప్పు, పాండ్ నిర్వహణకు వివిధ రకాలుగా ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందన్నారు. మూడేళ్లపాటు ఆయిల్పామ్ సాగు చేస్తే.. నాలుగో ఏడాది నుంచి ఆదాయం వస్తుందన్నారు. రైతులందరూ ఆయిల్పామ్ సాగుపై మరింత దృష్టి సారించాలన్నారు.రైతుల సందేహాల నివృత్తి కోసం.. ఆయిల్ ఫెడ్ పరిధిలో సలహా కేంద్రాలు సైతం ఏర్పాటు చేశామని తెలిపారు.టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ....

పామ్ ఆయిల్ సాగుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని, రైతులు లాభసాటి పంటలు వేసి ఆదాయం పొందాలని సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తొర్రూర్ లో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ ఎండి యాస్మిన్ పాషా, ఓపిడి ప్రవీణ్ రెడ్డి, శాస్త్రవేత్తలు సుహాసిని, అధికారులు మరియాన, ఏఎంసీ చైర్మన్ లు తిరుపతిరెడ్డి, లావుడియా మంజుల భాస్కర్, తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్, హరిపిరాల సర్పంచ్ స్వాతి రాజు, దుబ్బ తండ సర్పంచ్ విజయ లుంబ, వివిధ గ్రామ సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.







# ఏరులై పారుతున్న కల్తీ మద్యం..

**బెల్ట్ షాపులతో జేబులు ఖళీ చేసుకుంటున్న మందుబాబులు**

**అటు వైపు కన్నెత్తి చూడని ఎక్సైజ్, అధికారులు.**

**పినపాక కొత్తగూడెం ఏప్రిల్ 28,( క్విక్ టు డే న్యూస్).**

రెక్కాడితే గాని డొక్కాడని రోజు కూలి పని చేసుకునే పేద ప్రజలు పొద్దంతా కష్టపడి, సాయంకాలం వేళ ఒళ్ళు నొప్పులతో బాధలు పడే కొందరు ఉపశమనంగా మందు తాగి పడుకుందామని వైన్ షాప్ కి వెళితే ఆ వైన్ షాప్ లో తనకు కావలసిన మందు దొరకక, వైన్ షాపుల యాజమానుల ప్రోద్బలంతో నడుస్తున్న బెల్ట్ షాపులకు వెళ్లి కావలసిన మందు కొనుగోలు చేస్తున్నారు.తర్వాత నొప్పుల సంగతి దేవుడెరుగు, రాత్రి తాగిన మందుకు ఉదయం 9,10 గంటల వరకు కూడా మత్తు దిగకపోవడం పలు అనుమానాలకు తవిస్తోంది.పెద్దమ్మ గుడి, భద్రాచలం సారపాక బూర్గంపాడు కేంద్రంగా కల్తీ మద్యం ఏరులై పారుతోంది. ఆ మందు తాగిన మందుబాబులు వీరంగం బెల్ట్ షాపుల మధ్య చదరంగాలు ఆడుతున్నారు.పెద్దమ్మ గుడి భద్రాచలంలో భారీగా బెల్ట్ షాపులు, కిరాణా దుకాణాల పేరుతోనే అక్రమంగా మద్యం విక్రయాలు బహిరంగంగా సాగుతున్నాయి. మరింత ఆందోళనకర విషయం ఏమిటంటే,ఈ మద్యంలో కల్తీ జరుగుతున్నట్టు స్పష్టమైన సమాచారం ఉన్నప్పటికీ సంబంధిత శాఖలు నిశ్శబ్దంగా ఉండటం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. కల్తీ మద్యం తాగి భార్య భర్తలు గొడవలు పెట్టుకొని





విడిపోయిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి.మద్యం వ్యవస్థ బలపడటంతో ఈ మాఫియా మరింత దుస్సాహ సానికి దిగుతోంది. ఎక్సైజ్ శాఖ,రెవెన్యూ శాఖల నిర్లక్ష్యం ప్రశ్నార్థకంగా మారింది.ఎన్నోసార్లు ప్రజలు, మహిళలు ఫిర్యాదులు చేసినా స్పందన శూన్యం.కల్తీ మద్యం వల్ల ప్రజల ప్రాణాలకు



ముప్పు ఉన్నా, అధికారులు కనీస జాగ్రత చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధి కారులు మేల్కొని కల్తీ మద్యం మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి.లేకపోతే వైన్ షాపులు, బెల్ట్ షాపుల మీద దాడులు చేసి మద్యం సీసాలను ధ్వంసం చేస్తామని మహిళా సంఘాలు హెచ్చరించారు.

## పిల్లల భద్రతపై దృష్టి...

# వెల్జాల్ రైతు వేదికలో చైల్డ్ సేఫ్టీ వీక్ కార్యక్రమం నిర్వహణ

**బాలికల భద్రత... సామాజిక బాధ్యత.**

**వెల్జాల్ సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ తిరుమల**

**తలకొండపల్లి ఏప్రిల్ 28**

99 యాక్షన్ ప్లాన్ లో భాగంగా వెల్జాల్ లో చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్స్ నస్రీన్ బేగం, భూషణమ్మ , ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వానారాశి రాములమ్మ, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్ సీసీ శ్రీశైలం, పల్లెదవఖాన డాక్టర్ సంధ్య గ్రామ పంచాయతీ సెక్రెటరీ శరత్, హాజరయ్యారు.ఈ సందర్భంగా సుప్రవైజర్ తిరుమల మాట్లాడుతూ....పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు తెలిపారు. చిన్నారులపై జరిగే అనర్థాలను ముందుగానే నివారించడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. . పిల్లల భద్రత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల రక్షణ కోసం ప్రతి ఇంట్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలు గ్రామాల్లో తరచూ నిర్వహించడం ద్వారా పిల్లలపై జరిగే అఘాయిత్యాలను తగ్గించవచ్చని తెలిపారు.అంగన్వాడి టీచర్లు నస్రీన్ బేగం, భూషణమ్మ మాట్లాడుతూ. చైల్డ్ సేఫ్టీ వీక్ సందర్భంగా వివిధ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, పోస్టర్ ప్రచారాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.పల్లెదవఖాన డాక్టర్ సంధ్య మాట్లాడుతూ. కిశోర బాలికల భద్రత, ఆరోగ్యం, భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా టీనేజ్ దశలో ఎదురయ్యే సవాళ్లను గుర్తించి, వాటిని ఎలా సమర్థంగా ఎదుర్కోవాలో వివరించారు.టీనేజ్ గర్భధారణ వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యలు, భవిష్యత్తుపై పడే ప్రభావం గురించి స్పష్టంగా తెలియజేశారు. భావోద్వేగాలకు లోనవకుండా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని బాలికలకు సూచించారు. మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు టీనేజ్ వయసులో సాధారణమేనని, అయితే వాటిని ఒంటరిగా భరించకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలతో పంచుకోవడం ద్వారా పరిష్కారం కనుగొనవచ్చని తెలిపారు. చదువు మానేయడం భవిష్యత్తును దెబ్బతీస్తుందని, ఏ పరిస్థితుల్లోనూ విద్యను కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఇక సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సి.సి.శ్రీశైలం మాట్లాడుతూ అపరిచితులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని హెచ్చరించారు. “మీ శరీరం మీదే మీ హక్కు” అనే భావనను బలంగా నూరిపోస్తూ, ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే ప్రతిఘటించి, పెద్దలకు తెలియజేయాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా బాలికల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం సమాజంలో సురక్షిత వాతావరణం ఏర్పడాలంటే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. కిశోర బాలికలకు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జి శ్రీరాములు, వి .శేఖర్ ,నాయకులు వి. వెంకటేష్ , అంగన్వాడీ టీచర్లు విజయ, హంసకల , ఆశ వర్కర్లు సరస్వతి కవిత మాధవి, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.







## లుక్ టెస్ట్ పూర్తయ్యింది

**చిరు - బాబీ**

**కాంబినేషన్‌లో మూవీ**

అగ్ర కథానాయకుడు చిరంజీవి ఫుల్ జోష్‌లో ఉన్నారు. వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోన్న ఆయన తాజాగా కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించిన లుక్ టెస్ట్‌ను పూర్తి చేశారు. బాబీ దర్శకత్వంలో చిరంజీవి హీరోగా రెండో సినిమా రానున్న విషయం తెలిసిందే. మెగా 158గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమా అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఈ రోజు లుక్‌టెస్ట్ పూర్తయిందని..త్వరలోనే షూటింగ్ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. చిరు ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ 'హింసకు ముందు నిశ్శబ్దం' అనే క్యాప్షన్ రాశారు. దీంతో భారీ స్థాయి యాక్షన్ చిత్రంగా ఇది రానున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి ` బాబీ కాంబినేషన్‌లో గతంలో 'వాల్తేరు వీరయ్య' రూపొందింది. 2023లో వచ్చిన ఈ చిత్రం మంచి ఆదరణను సొంతం చేసుకోవడంతో వీరి రెండో సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఈ ఏడాది 'మన శంకర వరప్రసాద్ గారు'తో హిట్ అందుకున్న చిరంజీవి మూడు సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'విశ్వంభర' ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌తో పాటు శ్రీకాంత్ ఓదెల చిత్రం లైనప్‌లో ఉంది.

## మే15న మా ఇంటి బంగారం

**ఇంకా ప్రమోషన్స్ మొదలు పెట్టని నటి సమంత**

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నటిస్తోన్న తాజా చిత్రం మా ఇంటి బంగారం. నందినిరెడ్డి దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రాన్ని సామ్ భర్త రాజ్ నిడిమోరు నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మే 15 న ఈ చిత్రం రిలీజ్ కు సిద్ధమవుతోంది. రిలీజ్ ఇంకా పట్టుమని 15 రోజులు కూడా లేదు.. కానీ, ఇప్పటివరకు ఈ సినిమా ప్రమోషన్స్ మొదలుపెట్టలేదు. ఒకప్పుడు సామ్ సినిమా రిలీజ్ అంటే ఆ బజ్ వేరే లెవెల్ లో ఉండేది. కానీ, ఇప్పుడు అలా లేదు. రాజ్ నిడిమోరుతో పెళ్ళి తరువాత సామ్ ఒకపక్క నిర్మాతగా.. ఇంకోపక్క హీరోయిన్ గా చేస్తున్న సినిమా మా ఇంటి బంగారం. ఓ బేబీ లాంటి హిట్ తరువాత సామ్` నందినిరెడ్డి కాంబోలోవస్తోన్న చిత్రం కావడంతో ఓ రేంజ్ లో బజ్ ఉంటుంది అనుకున్నారు. అయితే సామ్ మాత్రం ప్రమోషన్స్ చేయడంలో విఫలమయ్యారు అని చెప్పొచ్చు. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి ఒక్క ప్రమోషన్ ఇంటర్వ్యూ తప్ప ఇంకేమి రాలేదు. వెన్నెల కిషోర్ ` సామ్ ఇంటర్వ్యూ రిలీజ్ అయినా కూడా అదేవి□ అంతగా ఆసక్తి రేకెత్తించలేదు అని టాక్. అందుకనే ప్రేక్షకులు సైతం మా ఇంటి బంగారం సినిమాను పట్టించుకోవడం లేదని అంటున్నారు. మరి ఇప్పటికైనా సామ్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసి ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగించకపోతే సినిమాపై ఆశలు వదులుకోవాల్సిందే అని పలువురు చెప్పుకొస్తున్నారు.




## వరుస సినిమాలతో బాలయ్య బిజీ

**కొరటాల శివతో తదుపరి మీవీ అంటూ ప్రచారం**

నందమూరి బాలకృష్ణ మాత్రం తన రూటే సెపరేటు అంటూ పయనిస్తున్నారు. ప్రస్తుతం ఆయన వయసు 66 సంవత్సరాలు. అయినా ఓ వైపు నటునిగా బిజీగా ఉన్నారు. మరోవైపు హిందూపురం ఎమ్మెల్యేగా తన నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. అలాగే తన తల్లి పేరిట నెలకొన్న బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్ గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇంత బిజీగా ఉన్నా ఈ సారి సినిమాల సంఖ్య పెంచాలని యోచిస్తున్నారు బాలయ్య. అందుకు తగ్గట్టుగానే పలువురు దర్శకులు, నిర్మాతలు ఆయనతో సినిమాలు తీయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓ సినిమా అయిన తరువాత మరో చిత్రాన్ని లైన్ లో పెడతారు ఎవరైనా. అయితే బాలయ్య ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ యాక్షన్ ఎంటర్ టైనర్ చేస్తున్నారు.ఆ సినిమా ఓ వైపు షూటింగ్ జరుపుకుంటూ ఉండగానే మరో చిత్రాన్ని లైన్ లో పెట్టనున్నారట బాలయ్య. ఈ మధ్యే బాలకృష్ణకు డైరెక్టర్ కొరటాల శివ ఓ సబ్జెక్ట్ వినిపించారు. ఆ స్జబెక్ట్ బాలయ్యకు ఎంతగానో నచ్చిందని, త్వరలోనే షూటింగ్ మొదలు కానుందనీ సమాచారం. ప్రస్తుతం బాలయ్య హీరోగా గోపీచంద్ మలినేని రూపొందించే చిత్రాన్ని సంక్రాంతికి రిలీజ్ చేసే ప్రయత్నంలో ఉన్నారు. వెంకట సతీశ్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.. ఇక బాలయ్యతో కొరటాల శివ రూపొందించే చిత్రానికి సాహు గారపాటి, మిక్కిలినేని సుధాకర్ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. సమాంతరంగా ఈ రెండు చిత్రాల షూటింగ్ జరపనున్నారు. వేసవి పూర్తి కాగానే ఈ రెండు చిత్రాల కోసం డేట్స్ కేటాయించారు బాలకృష్ణ. రెండు సినిమాల్లో ఒకటి సంక్రాంతికి వస్తే, మరోటి ఎప్పుడు వస్తుందనే అనుమానం కలుగక మానదు. రెండు సినిమాలు వచ్చే సంవత్సరమే వెలుగు చూస్తాయని వినిపిస్తోంది. అయితే ఈ యేడాది బాలయ్య సినిమా లేనట్టేనా అని అభిమానులు నిరాశ చెందుతున్నారు. నిజానికి బాలయ్య `గోపీచంద్ మలినేని చిత్రాన్ని ఈ యేడాదే దసరా కానుకగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు.

## మైఖేల్ మూవీ వసూళ్ల సునామీ

దివంగత పాప్ స్టార్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రతిష్టాత్మక బయోపిక్ 'మైఖేల' బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రికార్డులను తిరగరాస్తూ అంతర్జాతీయ స్థాయిలో సెన్సేషన్ సృష్టిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ.2000 కోట్లు మిలియన్ల మార్కుకు చేరువలో ఉండగా, భారత మార్కెట్‌లోనూ మైఖేల్ జాక్సన్‌కు ఉన్న తిరుగులేని క్రేజ్‌ను చాటుతూ రూ.20 కోట్ల భారీ వసూళ్లను సాధించింది. కింగ్ ఆఫ్ పాప్ మ్యూజిక్, ఐకానిక్ డ్యాన్స్ మూమెంట్స్ మరియు ఆయన జీవితంలోని లోతైన సంఘర్షణలను దర్శకుడు ఆంటోనీ ఫుక్వా వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించడంతో అంతర్జాతీయ ప్రేక్షకులతో పాటు భారతీయ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ పాత్రలో ఒదిగిపోయిన తీరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఆయన బాడీ లాంగ్వేజ్ మరియు డ్యాన్స్ విన్యాసాలు చూస్తుంటే సాక్షాత్తు మైఖేల్ జాక్సనే మళ్లీ తిరిగి వచ్చారా అన్నట్లుగా ఉందని విమర్శకులు సైతం కొనియాడుతున్నారు.



**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com